రైతు పక్ష పాత బడ్జెట్

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేటరూరల్, జూలై 26 : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రైతు పక్షపాత బడ్జెట్ అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూసినా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఆపన్న హస్తం అందించి వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు కేటాయించిందన్నారు. ఆరు గ్యారెంటీలకు హామీ పత్రమని, ఆర్భాటపు అంకెలు కాకుండా వాస్తవిక లెక్కల బడ్జెట్ అన్నారు. కేంద్రం వివక్షతను చూపిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు నోరు మెదపడం లేదని, ప్రజల ఆశలపై నీళ్లు చల్లారన్నారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 26 : జిల్లా కేంద్రంలోని పాతపోలీస్ హెడ్ క్వార్టర్‌లో 14 మంది టీంతో కలిసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి నుంచి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపరాదని సూచించారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై రామన్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, జూలై 26 : మండలంలోని కృష్ణానది పరివాహక గ్రామాలైన జటప్రోల్, మంచాలకట్ట, వేంకల్, మల్లేశ్వరం గ్రామాలకు చెందిన మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని పెంట్లవెల్లి ఎస్సై రామన్‌గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంచాలకట్ట గ్రామ సమీపంలోని కృష్ణానది ఒడ్డున మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఎడతెర్పి లేకుండా కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతంగా వస్తునందున్న కృష్ణానదిలోకి మత్స్యకారులు చేపల వేట కొనసాగించవద్దని, అదేవిధంగా నదీతీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది రాజన్‌గౌడ్, విష్ణుమూర్తి, మహేశ్, మూర్తి ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

అమ్రాబాద్, జూలై 26 : పదర మండలంలోని వంకేశ్వరం గ్రామంలో గ్రామపంచాయతీ 15వ ఫైనాన్స్ నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం విచారణ నిర్వహించారు. సాధారణ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌కు తెలియకుండా పంచాయతీ కార్యదర్శి శేఖర్ నిధులను దుర్వినియోగం చేసినట్లు మాజీ సర్పంచ్ దశరథ్‌నాయక్, ఉప సర్పంచ్ చంద్రమౌళి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి ప్రజలు సమక్షంలో విచారణ నిర్వహించగా వారికి తెలియకుండా కార్యదర్శి రెండు చెక్కులు రూ.20వేలు, రూ.63,500 మొత్తం రూ.83,500లను దుర్వినియోగం చేసినట్లు విచారణలో తెలిందన్నారు. ఈ మొత్తాన్ని రికవరీ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో వెంకటయ్య, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో వెల్గొండ గ్రామస్తుల రాస్తారోకో

బిజినేపల్లి, జూలై 26 : మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డిపై తప్పుడు కేసు నమోదు చేశారంటూ బిజినేపల్లిలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తుల ఒత్తిడితో సంబంధిత వ్యక్తిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, లైంగిక దాడి యత్నం కేసు నమోదు చేశారంటూ ఆరోపించారు. విషయం తెలిసిన స్థానిక ఎస్సై నాగ శేఖర్‌రెడ్డి రాస్తారోకో చేస్తున్న గ్రామస్తుల వద్దకు చేరుకొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కేసుకు సంబంధించి తమ పరిధిలో ఉండదని, డీఎస్పీని కలవాలని చెప్పడంతో ఆందోళన విరమించారు.

అనంతరం అక్కడి నుంచి గ్రామస్తులు నాగర్‌కర్నూల్‌కు చేరుకొని డీఎస్పీ శ్రీనివాస్‌ను కలువగా విచారణ నిర్వహించిన అనంతరమే నిజమని తేలితే చర్యలు తీసుకుంటామన్నారు. ఒకవేళ అబద్ధమని తేలితే కేసును కొట్టేస్తామని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

చారకొండ, జూలై 26: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారని సీపీఎం జిల్లా నేత బాలస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చిన బడ్జెట్‌లో సున్నా నిధులు కేటాయించడం దారుణమన్నారు. కార్పొరేట్, సంపన్నులకు మేలు చేసే విధంగా వారికే బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాలకు మొండి చేయి చూపించారని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళనలు చేపడుతామన్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు వినతి

అమ్రాబాద్, జూలై 26 : పదర మండల వ్యవసాయశాఖ తరపున ఏవో సురేశ్ పదర మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిలో తెలంగాణ ప్రభుత్వం రైతులు తీసుకున్న పంటరుణాలను లక్షరూపాయాల వరకు రుణాన్ని మాఫీ చేస్తూ రైతుల ఖాతాల్లో జమచేసిందని తద్వారా రైతులు పంటరుణాన్ని పునరుద్ధరణ లేదా కొత్తరుణాన్ని తీసుకోవచ్చని సూచించనట్లు ఏవో తెలిపారు. పంటరుణాల పునరుద్ధరణ ప్రక్రియలో కొంతమంది మధ్యవర్తులు జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారిని ప్రోత్సహించకుండా కేవలం రైతులకు మాత్రమే అన్ని పత్రాలను సరిచూసుకొని రుణాన్ని అందించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/ఇ, న్యూటౌన్, మహబూబ్ నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ అస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరైన దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/ఇ, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

TOLET SHOPS

★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.

NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కార్గిల్ విజయ్ దివస్‌పై ర్యాలీ

- అమరవీరులకు నివాళులర్పించిన నాయకులు

ఉప్పునుంతల : వెల్టూర్ పాఠశాలలో కార్గిల్ దివస్‌లో పాల్గొన్న విద్యార్థులు

లింగాల, జూలై 26 : కార్గిల్ విజయ్ దివాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం బషీర్ అహ్మద్ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు తమ ప్రాణాలకు ఫణంగా పెట్టి పాకిస్తాన్‌తో మంచుపర్వతాల్లో 60రోజుల పాటు యుద్ధం చేసి విజయం సాధించినట్లు తెలిపారు. అందులో భారత సైనికులు 527 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అదేవిధంగా సప్త శిక్షణ దివాస్‌లో భాగంగా మండల కేంద్రంలో ఉన్న చోళుల, నిజాం కట్టడాలను సందర్శించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వెంకటేశ్వర శర్మ, శంకరయ్య, పురుషోత్తం, నర్సింహ, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, జూలై 26 : అచ్చంపేట పట్టణంలో కార్గిల్ విజయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 1999వ ఏడాదిలో జూలై 26వ తేదీన భారత సైన్యం పాకిస్తాన్‌పై విజయం సాధించడంతో దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని జీఎన్ఆర్ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్ ఆధినేత వై.హనుమంతరాజు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సైనికుల వేషధారణతో పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేశ్ ఇన్‌చార్జీలు గౌస్ పాషా, సనామెహర్, వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్ కుమార్, నరేశ్, పూజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జూలై 26 : మండల పరిధిలోని వెల్టూర్ స్యూ మూన్ పాఠశాలలో విద్యార్థులు కార్గిల్ పోరులో వీరమరణం పొందిన వీరజవానులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. కార్గిల్ దివస్‌ను పురస్కరించుకొని విద్యార్థులు సైనికుల వేషధారణలో జాతీయ పతకాలతో 100అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించి అమరవీరులకు నివాళులర్పించారు.కార్యక్రమంలో హెచ్‌ఎం బాలరాజు, పాఠశాల కరస్పాండెంట్ నజీమా అజిమొద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెంచులకు ఉపాధి పనులు కల్పించాలి

కొల్లాపూర్, జూలై 26 : చెంచులకు ఉపాధి పనులు కల్పించాలని అమరగిరి మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీజన్‌తో సంబంధం లేకుండా చెంచులకు 30 శాతం డబ్బులను ఉపాధి హామీ పనుల కింద ఇచ్చే వారన్నారు. ప్రతి వ్యక్తికి 180 రోజులు పనులు కల్పించడంతోపాటు పనికి ముందుగానే సగం డబ్బులు చెల్లించడం మూలంగా చెంచుల వలసలు లేకుండా ఉండేవి కావని ప్రస్తుతం చెంచులు వలసలు వెళ్తుతున్నట్లు పేర్కొన్నారు. వెంటనే చెంచులకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

వెల్దండ, జూలై 26 : వెల్దండ మండల సైనికుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా వెల్దండకు చెందిన మట్ట చంద్రశేఖర్‌గౌడ్ నియమకమయ్యారు. శుక్రవారం వెల్దండ మండల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, యాదయ్య, ఉపాధ్యక్షుడిగా పురుషోత్తంచారి, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బీమయ్య, సభ్యులుగా తిరుపతయ్య, వెంకటేశ్‌లు ఎన్నికయ్యారు. సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నూతన కమిటీని సన్మానించారు. కార్యక్రమంలో పలువరు మాజీ సైనికులు ఉన్నారు.

సంతకు సెలవు

కల్వకుర్తి, జూలై 26 : కల్వకుర్తి పట్టణంలో ఆదివారం సీఎం బహిరంగ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో కల్వకుర్తి పట్టణంలో ఆదివారం నిర్వహించే పశువుల సంతకు సెలవు ఇస్తున్నట్లు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ తెలిపారు. పశువుల సంతతో ముఖ్యమంత్రి బహిరంగ సభకు ఇబ్బందులు ఉంటాయని, అందుకే సంతకు సెలవు ఇచ్చినట్లు కమిషనర్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులు పశువులను సంతకు తీసుకురావద్దని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కొత్త గేట్ నుంచి హైదరాబాద్ చౌరస్తా, మహబూబ్‌నగర్ చౌరస్తా, నాగర్‌కర్నూల్ చౌరస్తా, మున్సిపల్ కార్యాలయం, ముఖ్యమంత్రి సభాస్థలి వరకు రోడ్లపై పండ్ల విక్రయాలు, టిఫిన్, తోపుడు బండ్లపై వ్యాపారాలు చేయొద్దని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని కమిషనర్ హెచ్చరించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 26 : 17 ఏండ్ల నుంచి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాలోని ఆరోగ్య ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు కుర్మయ్య, మహేశ్, బంగారయ్యలు శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు డీపీవో క్యాడర్ కల్పిస్తూ జీతాలు పెంచాలన్నారు. మా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

బల్మూరు ఎస్సైగా గురుస్వామి

బల్మూరు, జూలై26 : బల్మూరు ఎస్సైగా గురుస్వామి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన బాలరాజు సెలవుల్లో వెళ్లడంతో ఇందిరకు అటాచ్ ఎస్సైగా ఇక్కడ పనిచేశారు. గురుస్వామి నాగర్‌కర్నూల్ వీఆర్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. నూతన ఎస్సైకి స్థానిక పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

సబ్‌జైల్ సందర్శన

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 26 : రాష్ట్ర న్యాయ సేవా సమితి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్‌జైల్‌ను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి సబిత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలు, వంటగది, నిత్యావసర సరుకులు వారు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ ఖైదీలు బాత్‌రూంలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఎవరైనా ఆర్థిక స్థోమత లేక ఉన్నట్లయితే వారికి మా సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. కార్యక్రమంలో దేవిక, రాజు, బాలరాజు ఉన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు సవరణ కేంద్రం పరిశీలన

వెల్దండ, జూలై 26 : మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ కేంద్రాన్ని జెడ్పీ సీఈవో గోపాల్ పరిశీలించారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. గృహాజ్యోతి, సబ్సిడీ సిలిండర్ తదితర ప్రజాపాలన దరఖాస్తుల సవరణపై ఆరా తీశారు. కార్యక్రమంలో అధికారులు ఓబులేశ్, సత్యపాల్ రెడ్డి, రేవంత్‌రెడ్డి, సునిత, లక్ష్మణ్ ఉన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్

కల్వకుర్తి, జూలై 26 : ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటు చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం, విద్య, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ సీతారామరావుతో కలిసి కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఏఏ తరగతులు, ఏ పాఠశాలల్లో చదువుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ గురించి వాకబు చేశారు. వార్డెన్ అందుబాటులో ఉంటున్నాడా అని విద్యార్థులను ప్రశ్నించాడు. విద్యార్థులు ఉంటున్న గదులను, స్నానపు గదులను, వంటశాలను, వండిన ఆహార పదార్థాలను, మెను, హాజరు రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి భోజనం చేశానని, భోజనం నాణ్యతతో ఉందన్నారు. విద్యార్థులు తన దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారని వాటిని త్వరలో పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు రుచికరమైన భోజనాన్ని అందించే విధంగా అధికారులు పనిచేయాలని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి తాసీల్దార్ ఇబ్రహీం ఉన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఉప్పునుంతల : అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

ఉప్పునుంతల, జూలై 26 : వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీపాషా అన్నారు. మండలంలోని సదగోడులో శుక్రవారం డ్రైడే సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జూలై 26 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్‌వైజర్ వెంకటమ్మ అన్నారు.శుక్రవారం మండలంలోని పద్మన్నపల్లి గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా మలేరియా, టైఫాయిడ్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ వెంకటమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇంటి పరిసరాల్లో మురుగునిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. అదే విధంగా వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా, డెంగీ తదితర వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ సోమాని, ఏఎన్ఎం యాదబాయి, ఆశలు జ్యోతి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 26 : ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే స్కీంలకు బ్యాంకు అధికారులు సహకరించాలని ఈఎఫ్ఐఎస్ఈ చైర్మన్ కేబీ వెంకట్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎనర్జింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్టార్టప్ ఇంటర్ ప్రాసెస్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి స్కీంలు, రుణాలను సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారం పెంచుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మా సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రమేశ్, ట్రెజరర్ రాజు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 26 : నేషనల్ అచివ్‌మెంట్ సర్వే 2024లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదామని విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫోద్దీన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్ ప్రాథమిక స్థాయిలో గణితం, పరిసరాల విజ్ఞానం, తెలుగు, ఇంగ్లిష్ విషయాల్లో ప్రభుత్వ హైస్కూల్‌లో సెకండరీ స్థాయిలోని అన్ని సబ్జెక్టులోని రిసోర్స్ పర్సన్లకు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యాసన ఫలితాల సాధనకు మెళకువలు అనే అంశాలపై జిల్లాలోని అన్ని మండలాల నుంచి హాజరైన రిసోర్స్ పర్సన్స్‌కి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్‌పర్సన్స్, వివిధ మండలాల నుంచి సబ్జెక్ట్ వైస్ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, బ్యాండ్ పంపిణీ

కోడేరు/తాడూరు, జూలై 26 : మండలంలోని ఎత్తం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆగ్రామ తాజా మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ సాయిని శ్రీనివాస్‌రావు, సాయిని వరలక్ష్మిలు 84 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే తాడూరు మండలంలోని అల్లాపూర్ యూపీఎస్ పాఠశాలకు హైదరాబాద్‌కు చెందిన ప్రేమ్‌చందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రూ.8500ల విలువ గల బ్యాండ్ సెట్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ లాలు, క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపకుడు రాఘవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

తాడూరు, జూలై 26 : మండలంలోని యంగంపల్లిని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో జ్యోతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించిన ఆమె నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు.

మెరుగైన బోధన చేయాలి

వెల్దండ, జూలై 26 : విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు కృషి చేయాలని డీఈవో గోవిందురాజులు అన్నారు. శుక్రవారం వెల్దండ ప్రభుత్వ మోడల్ పాఠశాలను డీవో ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, వైస్‌ప్రిన్సిపాల్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధన పీఆర్టీయూటీఎస్‌తోనే సాధ్యం

అచ్చంపేట, జూలై 26 : ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధన పీఆర్టీయూటీఎస్ తోనే సాధ్యమని జిల్లా అధ్యక్షుడు సూర్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ శ్రీనివాసులు, వెంకటేశ్వర రావు, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, పూర్ణ స్వామి, రాములు, సాజీద్ పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

రైతులతో మాట్లాడుతున్న ఏవో కృష్ణయ్య

అచ్చంపేటరూరల్, జూలై 26 : రూ.లక్ష లోపు బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు ఆందోళన చెందొద్దని ఏవో కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సిద్ధాపూర్ రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయంలో ఆలస్యమైనా రూ. లక్షలోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ అవుతుందని భరోసా కల్పించారు. బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. కొత్తగా పాసు పుస్తకాలు పొందిన రైతులు వచ్చే నెల 3వ తేదీవరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిద్ధాపూర్-సింగారం ఏఈవో రవితేజ, రైతులు ఉన్నారు.

సీఎం సభాస్థలి ఏర్పాట్లు పరిశీలన

కల్వ